# జాతర

చిత్తూరి కోటేశ్వరరావు

పద్మ, నర్సింహులు పెళ్లి జోరుగా, ఘనంగా అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరుగుతోంది. ముత్తయిదువలు పద్మను నిండుగా అలంకరించి పెళ్లిపీటల మీద కూర్చోబెట్టారు.

పద్మ అందం చూసి నర్సింహులు ఒక్క క్షణంపాటు విస్తుపోయాడు.

మధ్యలోవున్న తెర [illegible]తో బాధ పెడుతోంది. అయినా భరిస్తూనే వున్నాడు. కొన్ని క్షణాలలో ఆ తెర వుండదు కదా అని తనకు తానే సమర్థించుకుంటూ ఆ క్షణం కోసం ఎదురు చూస్తున్నాడు.

రానే వచ్చింది.

జరగవలసిన తంతులన్నీ పూర్తయ్యాయి.

పద్మ నర్సింహులు సొత్తు అయింది.

ఇద్దరూ పెళ్లి మండపం చుట్టూ ప్రదక్షిణం చేయడానికి లేచారు. మొదటి ప్రదక్షిణం అయింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా కేకలు, పెడబొబ్బలు మిన్నుముట్టాయి.

పెళ్లి పందిరిలో ఉన్నవాళ్లు అందరూ ఏదో పిడుగు పడ్డట్టు హతాశులైపోయారు.

ఊహాలలో విహరిస్తున్న నర్సింహులుకి పరిస్థితి ఏమీ అర్థంకాలేదు.

పెళ్లి పందిర్లో తోసుకుంటూ వస్తున్న జన సందోహాన్ని పద్మ తీక్షణంగా చూసింది.

క్షణాలమీద జనవాహిని ప్రవాహంలా పెళ్లిపందిరిని ముట్టుముట్టింది. వచ్చిన పెద్దలు పద్మ తండ్రి వీరయ్యను నిలదీసారు.

"చిన్నవాళ్లకు బుద్ధి లేకపోతే పెద్దవాడివి నీకయినా మతిపోయిందా? కులం తక్కువవాడితో తగుదునమ్మా అంటూ ఇంత అట్టహాసంగా పెళ్లి చేస్తావురా... మన కులంలో చెడబుట్టావు. ఎంత నీచానికి ఒడిగట్టావురా... ఈ రోజు నుంచి ఆ కులం తక్కువ వెధవలను మనతో సమానం చేస్తావా... రేపటినుంచి వాళ్లు వస్తే మనం లేచి నిల్చోవాలా? వాళ్లకు కూడా మనతోపాటు కూడు తినే దశకు తెప్పించావురా వెధవా... నీతిమాలినవాడా..." అని శాపనార్థాలు పెడుతూనే పెళ్లిపందిరిని చిందరవందర చేయసాగారు.

కొందరు పందిరి పీకి గుట్ట వేస్తుంటే మరికొందరు చేతికి అందిన బల్లలను, కుర్చీలను విరగదీస్తున్నారు. మరికొందరు కంటికి కనిపించిన ప్రతిదీ సర్వనాశనం చేయసాగారు.

అంతటితో సరిపెట్టుకోక వీరయ్యపై కూడా చేయి చేసుకోసాగారు.

నర్సింహులు దిక్కుముఖంతో ఏం చేయాలో తోచక మెడలోవున్న పూలదండవైపు చూసి తల వంచుకుని నిలుచున్నాడు.

జరిగిన దారుణాన్ని చూస్తూ సహించలేకపోయింది పద్మ. ఒక్కసారిగా అపరకాళికావతారం ఎత్తింది. ఆమె అరుపులో జన ప్రవాహానికి ఆనకట్ట కట్టినట్టయింది.

"ఎవడురా కులంతక్కువ? నా మొగుడ్ని తిట్టే ధైర్యం మీకు ఎక్కడిదిరా? వాళ్లు పొలం చేస్తే తిని బతికే వాళ్లు మీరు. వాళ్లు లేనిదే మీ ఇళ్లల్లో ఖజానాలు నిండవు... వాళ్లే లేకపోతే మీరు పట్టణాలలో కులకడానికి డబ్బు ఎక్కడినుంచి వస్తుంది? ఊడిగం చేయడానికి అయితే వాళ్లు... పక్కలు వేసేవాళ్లు వాళ్లు... తీసేవాళ్లు వాళ్లు.. పొలాలను పండించేది, పొలాలకు కాపలా కాసేది, మీకు తాగునీళ్లు ఇచ్చేదీ వాళ్లే. వాళ్లు మీకు కులం తక్కువ వాళ్లా? అయినా మా అయ్యకు ఇష్టమైంది.. నాకు ఇష్టమైంది. మధ్యలో కాదు అనడానికి మీరెవరు? ధైర్యం వుంటే ముందుకు రండి" అంటూ పద్మ కొకముడి బిగించింది.

ఊహించని ఆ పరిణామానికి బిత్తరపోయారు జనం.

కాని వెంటనే ధైర్యాన్ని పుంజుకుని పారిపోతున్న వాళ్లందరినీ కూడగట్టుకుని మరీ పద్మపై తిరగబడ్డారు.

"చీకటోళ్ల మాదిరిగా మాట్లాడతావేమిటే? ఈ నర్సింహులుగాడు చీకటోడేకదా. కులం గురించి చెప్పేంత గొప్పదానివా నువ్వు... ముందు దీని నోరు మూయించండిరా" గర్జించాడు భూపాల్ రెడ్డి.



అంతే...

రక్తం మడుగులో పద్మ మునిగి తేలుతోంది.

నర్సింహులు బిత్తరపోయాడు.

ఆమె శవంపైపడి భోరున విలపిస్తున్నాడు.

పెళ్లిపందిరి బోసిపోయింది.

నర్సింహులు వెక్కివెక్కి ఏడుస్తూనే వున్నాడు.

"ఏందిరా... గట్ల ఏడుస్తుండవు." అంటూ నరసింహుల్ని గదమాయించాడు పక్కనే పడుకుని వున్న తండ్రి.

"అరె... పెండ్లి ఏమందయ్యా..." అని చటుక్కున నాలుక కరుచుకున్నాడతను.

"ఏందిరా నీయవ్వ... పెండ్లంటుండవు. వస్తవే... గట్లుండు బిడ్డా... తొందర పడమాక... మా అక్క బిడ్డ జర పెద్దదిగానీ..."

నర్సింహులు తనకు వచ్చిన కలక అదిరిపోయి వెంటనే పద్మతో చెప్పాలని పొలం వెంబడి పరుగెత్తాడు.

★ ★ ★

కారేగట్టు అడవుల్లో అన్నలు ఎప్పుడు తిరుగుతూ వుంటారు. తమ సిద్ధాంతాన్ని గ్రామ ప్రజలకు తెలియజేస్తూ సమ సమాజాన్ని నిర్మిస్తామని చెబుతూ ప్రజలను తమ మాటలతో ఆకట్టుకుంటుంటారు.

- వాళ్ల మార్గంలో ఎవరైనా తటస్థించినా, తారసపడినా అంతమొందించడానికి వెనుకాడరు. వాళ్లు చెప్పే ప్రతి విషయాన్ని గ్రామ ప్రజలు విని ఏదో ఆకర్షణకు లోనవుతుంటారు.

నర్సింహులు కూడా వాళ్ల గురించి విని వున్నాడు.

కారణం... అతనిని, అతని కుటుంబాన్ని మిగిలి అతని బంధువులందరినీ ఇప్పటికే కులం తక్కువ వారిగా, అసమర్థులుగా, అప్రయోజకులుగా కేవలం తమ ఇళ్లల్లో వెట్టి చాకిరీ చేయడానికి రేయింబవళ్లు కష్టపడి తమ పొలాలకే కాపలా వుండిపోవాలని...' భూస్వామి పెద్దందార్ల ఇళ్లల్లో తోడేళ్ల పాలిట పడిన జీవాల మాదిరిగా కారేగట్టు ప్రజలు చూస్తూనే వున్నారు.

నర్సింహులు లేత హృదయం గ్రామాల్లో జరుగుతున్న అక్రమాలను చూడలేక, ఆక్రందనలు వినలేక జీవితమంటే విరక్తి కలిగి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనే ధైర్యంలేక మూగగా రోదిస్తుండేవి.

ఆ హృదయ స్పందన వినగలిగిన వ్యక్తి పద్మ మాత్రమే

పద్మ అక్షర జ్ఞానం కలిగిన యువతి.

పై చదువుల కోసం పట్టణం పోలేక ఇంటికి తనే పెద్దదిక్కు కావడం వలన నగటు మధ్య తరగతి కుటుంబాన్ని నడుపుతున్న తండ్రికి తనే తోడై అన్నింటా సహాయం చేస్తూ వుంది.

★ ★ ★

"నర్సీ... ఏందట్లా పరుగెత్తుకొస్తుండావు. పడితే బొమికలుండవు..." అంటూ అతనిని పద్మ ఆపింది.

ఆయాసంతో రొప్పుతూ నర్సింహులు కూలబడ్డాడు. గుండె దడ తగ్గలేదు అతనికి.

"ఏందిరా నర్సింహా... మీ అయ్య పొద్దెక్కినా పొలానికి రాలేదు. గట్లయితే ఎట్లా... రేపు పద్మమ్మ అత్తారింటికి పోతే మీరు నన్ను చెరువులో ముంచుతారుగదరా... రా రా నాగలిపట్టు..." అంటూ అప్పచెప్పాడు వీరయ్య.

నర్సింహులు మనసులోని మాట చెప్పలేక పొలం పనిలో మునిగిపోయాడు.

పొలంలో పట్టుమని ఓ రవ్వంతసేపు కూడా వీరయ్య పని చేయలేదు.

వాళ్ల పొలాలన్నీ సాగు చేస్తుంది నర్సింహులే.

నర్సింహులు లేకుంటే ఆ ఉన్న పది మళ్లు ఎండుకు పోతాయి. తనే కాకుండా ఇంకా నలుగురైదుగురు తిండి తినాలంటే అతని అండ కావాలి అని తెలుసుకున్న పద్మ అతనంటే పడి చస్తుంది.

అతనికి పద్మ చుక్కల్లో చుక్క.

ఎటు చూసినా ఏం చేసినా నర్సింహులుకి ఆ ఊరి పొలిమేరమ్మ పద్మే.

"నర్సీ... ఏమైంది నీకు. ఇయ్యాల జరంత తొందరగా వచ్చుంటే మాట పడవుకదా... బుద్ధి సరిగా వుండదా... రాత్రి ఏడకుపోయినవ్. అన్నలు

చెప్పింది బాగా ఇంటుండవా. ఆ ృంతో పోతివా ఖతమ్... నన్ను ముండను జేస్తివా .. ఆ బుద్ధిగా ఇనుకో... నిన్ను నమ్ముకుంటే గట్ల జేస్తావ్. మంచిగా చెప్తుండా రేపు బతుకమ జాతర. మల్లీ జాతరకు నా మెడలో తాళి క ట్టు'' అంటూ నర్సింహులు చెవిలో ఊదింది పద్మ

''ఓయమ్మో నా కొంప ము చితివి. మనకు మనువు ఏంది. నేనెవరు? న ్య ఎవరు?నా కులమేంది? నన్ను మనువాడతా . నన్ను తాళి కట్టమంటావ్... బుద్ధి చెడింది నా ్కదు నీకు...' ' అంటూ పద్మవైపు చూసాడు.

''ఓయ్ నర్సీ... మనువు ఆడి నిన్నే ఆడతా. లేకుంటే ఈ కట్టె గిట్లనే వ ుటుది. నువ్వు లేకుండా మా ఇల్లు ఎట్ల నడుస్తది ఏడు జాతరల సుంచి జూస్తుండా... నువ్వు, మీ ుయ్యా మాకు జేసింది నాకు ఎరుకే... కులంతో కేంటి... నాకు నీవు కావాల నీకు నేను కావాల వద్దా చెప్పు'' అంటూ పద్మ అతని మీదకి ఉరి ంది.

''గట్టయితే సరి...'' అని న ంహులు రాత్రి తనకు వచ్చిన కల చెప్పబోయాడ

నర్సింహులు చెప్పేది వినిపి ుకునే స్థితిలో లేదు పద్మ. ఆనందం పెల్లు కింది. ఇంటికి పరుగుతీసింది.

ఆలోచనలో పడ్డాడు నర్సిగాడ

నిజమే... ఈరయ్య, పద్మొళ్ళ .. వాళ్ల అమ్మ, తమ్ముళ్లు, అన్నదమ్ములుగానీ తన ుగానీ, అయ్యను గానీ ఎప్పుడూ కులం తక్కువో ్గా జూడలేదు. పొలంలోకి కూడు వస్తే ప ్వే కూర్చుని తినమనేవాళ్లు. కానీ తనే దూర గా వుంటాడు.

ఎన్ని రా త్రిళ్లు పద్మ, తను రహస్యంగా తిరుగుతున్న .దీ ఈర య్యకు తెలుసు. అంటే అంత మనసుండబ ట్టే తెలి ఊరుకుంటుందా?

. సరే నుకుంటూ నర్సింహులు నిట్టూర్చాడు.

★ ★ ★

ఈ మధ్య పోలీసోళ్ల గట్టు చుట్టూ తెగ తిరుగ ుందరు.

ఆ గట్టుకింద నీళ్ల చెరువు... ఆ నీళ్ల చెరువు కింద దో పని జరుగుతుంది. పదిమంది ఎప్పుడూ తిరుగ తుండారు.

ు గానాంబాయి, చినవీరయ్య ఆ పని చేయిస్తుం దరం ...

ఆ న్నలేమో చినవీరయ్యను డబ్బులు అడుగుతు ండార . పోలీసోళ్లేమో అన్నలను పట్టాని వస్తుండారు . నర్సింహులుకి అన్నలు తెలుసని పోలీసోళ్లకు తెలిస్తే అతన ఖతమ్!

''ఇదిగో చెప్తుండా... రాత్రిళ్లు అన్నలతో కలిసి ంచినా రేపొద్దున నీళ్లలో నేను తేలతా. ఆ తరువ త పోలీసోళ్లు నిన్ను ఖతం చేస్తారు. మా అయ్య, నావాళ్లు దిక్కులేనోళ్లు అవుతారు. చేతిలో చెయ్యి వేసి జెప్పు... నా తలమీద చెయ్యేట్టు. ఊరి బయ పోలేరమ్మ తోడుగా చెప్పు ఇంకెప్పుడు అన్నలతో తిరగనని... నేను గావాలా... అన్నలు కావా ...'' అంటూ మారం చేసి మరీ ప్రమాణ ం చే యించుకున్నది పద్మ.

నర్సింహులుకి తన సర్వస్వాన్ని అర్పి ుకున్నది.

అందుకే తొందరగా మనువాడమని చెవిలో పోరిం ది.

'నర్సి మంచి ఆకలి మీద వుండావు. దా... నీకో ం సద్దిగారెలు తెచ్చినా...'' గారాలుపోతూ అన్న పద్మ.

ఇలం గట్టుమీద చతికిలపడ్డారు ఇద్దరూ. .

'మనూరికి ఇవ్వాళ ఎవరో బ్యాంకోళ్లు వస్తారం ట. అప్పు ఇస్తారంట. కాగితాల మీద సంతాకాలు పెట్ లంట. ఎంతకాలం ఈ నాగలితో పని జేస్తవు.

జరంత డబ్బు లోన్‌గా తీసుకుని ట్రాక్టర్ కొను. మా పొలలే కాకుండా చుట్టుప్రక్కల పొలాలను కూడా దున్ని జరంత డబ్బు సంపాదించవచ్చు. అంతేకానీ ఇరవై నాలుగుగంటలూ కులం తక్కువ, కులం తక్కువ అని ఏడవమాక. నేనుండగా నీకు కులంతో ఏం పని?మనువాడి ముందుకు పోవాల.''

''అన్నలు ఊర్లలో తిరిగే పోరగాళ్లను రమ్మని పిలుస్తుండరంట. నా తమ్ముడు పర్వతాలు ఈ మధ్య అన్నలతో తిరుగుతుండడు. వాడి మీద కొస్త నజరుపెట్టు. ఏంది మీరంతా అన్నలు అన్నలు సడి జస్తున్నారు. ఏం ఉద్ధరిస్తరు. బతకలేక అన్నల దగ్గరకు పోవాలె'' అని నిలదీసింది పద్మ.

''నిజమే. అన్నలు గట్టుకాడకు వస్తుండరు. పోలీసోళ్ల గస్తీ ఎక్కువయినాది. ఆళ్లు మాత్రం పోరగాళ్ల కోసం కాసుకునే వున్నారు. ఇక నేను అన్నలతో కలవ. నీ మీద ఒట్టు'' అని మరొకసారి పద్మకు ప్రమాణం చేసి చెప్పాడు నర్సింహులు.

రోజులు గడుస్తున్నాయి.

బతుకమ్మ జాతరపోయి చాలా కాలమాయె.

మనువు ఆడేందుకు నర్సింహులుకు ఇంకా ధైర్యం రాలేదు.

పద్మ ఒక కంట నర్సింహుల్ని మరొక కంట తమ్ముడ్ని కనిపెడుతూనే వుంది.

★ ★ ★

రేపు వచ్చే బతుకమ్మ జాతరకన్నా తన మెడలో నర్సింహులు తాళి కడతాడా? ధైర్యం జేస్తడా లేదా? ఎప్పుడూ కులం తక్కువ అని గుంజుకుంటడు. పరేశాన్ అవుతాడు. కులం ఏడవుంది. అందరూ మనుషులేకదా.

బాంకోళ్లు అప్పు ఇవ్వనన్నారంట. తాకట్టు పెడితేగానీ అప్పివ్వరంట. తాకట్టు పెట్టేందుకు నర్సిగాడి దగ్గర ఏముంది?ఉన్న పొలం అంతా తన అయ్యదాయె. మనువాడిన తరువాత అయినా అయ్యకు చెప్పి పొలం తాకట్టు పెట్టించాలి. ట్రాక్టర్ కొనిపించాల. గరీబోడిగా ఎంతకాలం వుంటాడు?


ఈ గ్రామంలో వుండే పెద్ద మనుషులంతా వాళ్లకు వాళ్లే అన్నీ తీసుకోవాలంటారు? అన్నింటి లో వాళ్ల మాటే నెగ్గాలంటారు. అయినా నర్సింహులు ఎందుకి తిట్టడం? అందరిలాగే ఆడు కూడా అప్పు తీసుకునేందుకు బాంక్ వచ్చిండు. ఆ మాత్రం దానికే పెద్దాళ్లు తిట్టాలా?

ఆలోచన చేస్తున్న పద్మనాభం మీద చేయి వేసాడు నర్సింహులు.

''జాతర ఎప్పుడొస్తుందా అని కలగంటున్నావా?-

''గట్లకాదులే... ఈ ఊళ్లో వాళ్లు నన్నెందుకు తిట్టిండ్రు. తిట్టిందానికి తిరిగి తిట్టాల. నువ్వేమ న్నా వాళ్ల గంజి తాగుతుండవా? కులం తక్కువోడి






## నమ్మకం

''నాకు సైఫ్‌ఖాన్‌పై నమ్మకం ంది. అతన్ని నేను పూర్తిగా నమ్ము తాను. అతనిపై లేనిపోని పుకార్లు స ్టించి అతన్నీ, నన్నూ వేరువేద్దామని చా ాముం ది ప్రయత్నిస్తున్నారు. కానీ ని మ్మల్ని విడదీయడం ఎవరికీ సాధ్యంకాదు ' అం టూ నవాళ్లు విసురుతోంది అమ ృతాసిం గ్. ప్రపంచమంతా ' యను బిజీగా వుంది. వాళ్లను విడదీసేటంత తీరిక, ఓపిక ఎవరికున్నాయి!

కె.ఎస్



ని అని తిట్టిం(డా? గట్లయితే మీ అత్త రం మ్మను ఈవూరి పెద్దాయన ఎట్ల వుంచుకు న్నడు ఆమె ఇంటికి పోతడు. ఆమెతో పండతాడు. ఆమె కులం తక్కువది కాదా? ఆమెకు అన్నీ చేయొచ్చు మరి నువ్వు కులం తక్కువోడివి ఎట్లా అయ్యా ?''

''వాళ్లకు నువ్వు ఎప్పుడూ గరీబ గానే వుండాలగామోను. ఈ వూరోళ్లకు బుద్ధి కపోతే ఆ బాంకోళ్లకు అయినా బుద్ధి ఎందుకు దు... బాంకులుండేది గరీబోళ్ల కోసమేకదా. తాకట్టు పెట్టేందుకు ఏముందని... మా నాయన వ్నదం తా ఎప్పుడో తాకట్టు పెట్టె... నీకేముండది ఇంకా. నీ కుండది అల్లా నేనొక్కదాన్నే. నువ్వు కూడా నదులుకున్నావా నీ గతి అన్నల పాలే. ధైర్యం చేయి...మనువాడు...

ఎప్పుడూ గరీబోడుకిందే వుండొద్దు. నువ్వు అమీర్‌గావాల. నీకా నస్తే నదువు లేకపోతే . రేపు మీకు పిల్లలు పుడితే వాళ్లనేమి చేస్తవు. ఇదిగో మంచిగా చెప్తుండ ఇమకో. మా నాయనక నువ్వు నేను తప్ప ఇంకెవ్వరు లేరు. నర్సిలా గాడు అన్నల్లో జేరిపోయిండు. ఇంకొక ఆడపిల్ల వుంది. దానికి మనువు చేయాల. ఊళ్లో వాళ ఏదో అంటుండరని ఊరికే దిగులు పడితే రోజు గడుస్తదా...'' అంటూ ధైర్యం చెప్పింది ప మ.

నర్సింహులు మౌనంగా తల వూపాడు.

''ఇదిగో నర్సీ ఊరికే తల వూపడం కాదు. బతుకమ్మ జాతర ఇంకా నాలుగురోజులే వుంది. ఈపారి నా మెడలో తాళి కడితే సరి. లేదం నేను మనువు కావడం ఖాయం. నీ మనసులో ఏ ముందో నాకు చెప్పకపోతివి. ఏదయినా అడిగితే నవ్ తావు. ఆ నవ్వు నాకెరికలేదు. మా నాయన్ను ం దరూ

నా మనువు చేయమని తొందరు చేస్తుండు . మన సంగతి తెలిసి ఆయన ఊరుకుండడు. ఇంకా ఆలస్యం చేస్తే మంచిగా వుండదు. నీవేంది యిలా వుంటవు. తొందరగా చెప్పు... ఇంకా నాలుగు రోజులు వున్నాయి. ముత్తయిదువ మాదిరి జాతర లో కాలుదొక్కుతా'' అంటూ తను చెప్ప మకు న్నదంతా చెప్పేసింది పద్మ.

నర్సింహులు ఈపారి నవ్వలేదు.

ఆ మాత్రం దానికే పొంగిపోయింది ఆమె హృదయం.

ఆమె మనసుపడే తొందరకన్నా వేగంగ కాలం గడచిపోయి పద్మ ఎదురు చూసే క్షణ రానే వచ్చింది.

తెల్లవారితే జాతర

జరగబోయేమనువును గూర్చి రంగుల ఊహల తో విహరిస్తున్న పద్మ చెవిన ఊహించని పిడ గులాం టి వార్త పడింది.

ముందు నమ్మకపోయినా ఆ మాటలు ప్తుంది కన్నతం(డి కాబట్టి నమ్మక తప్పలేదు.

''ఏంది నాయనా... నువ్వు చెప్పేది''



ఎప్పుడు

అప్పారావుకి జాతకం చెప్తున్నాడు జ్యోతిష్యుడు.

''మకు సంవత్సరం (కితమే ఇద్దరు పిల్లలు పుట్టారు''

''వునుగానీ పెళ్లెప్పుడు అవుతుంది వివరంగా చెప్పండి''

—సిహెచ్.వి.వి.ఎస్.మూర్తి (కొమరగిరిపట్నం)

''నిజమేనే.. నర్సిగాడిని ఊరి పెద్దలు పంచాయతీ పెట్టి ఊ మధ్యలో చెట్టుకు కట్టేసిండం ట

''ఎందుకు నర్సింహులు ఏం జేసిండు?

''అన్నలకు ఊరు గురించి చెప్తుండడంట'' అన్నాడు వీరయ్య.

''చెప్తుండని ఊరోళ్లకు ఎట్లా తెలిసింది. ఎవరయినా ఎప్పుడయినా ఎక్కడయినా చూసిం(డా ... నర్సింహులు కొడుతుండరో నాకు తెలుసయ్యా

''ఎందుకు కొడుతుంరే... తెలిస్తే చెప్పరాదె...'

''మొన్న బాంకోళ్లు వచ్చినప్పుడు నర్సింహులు అప్పివ్వలేదుకద. నేను ఊరోళ్ల మీద నోరు పారేసుకున్నాన అయ్యా... అయినా నేనేం తప్పు అన్నానే. ఈ బాంకోళ్లు గరిబోళ్లకు అప్పులిస్తనంట రు. గరీబోళ్లను గొప్పోళ్లుగా జేస్తంటరు. నర్సింహులుని పొలం కాగితాలు తెమ్మంటే ఏడనుంచి తెస్తడు? ఆ కాగితాలన్నీ ఆళ్ల అయ్య ఎప్పుడో తాకట్టు పెట్టిండు. ఆళ్ళ భూమిలో వాళ్ల అయ్యే సేద్యం చేస్తనే వుండెడు కదా. ఎప్పుడో ఒకప్పుడు గుట్టుక్కుమండు. మరి ఆ కాగితాలు ఇచ్చేదెవ్వరు? ఇవ్వమని అడిగేది ఎవరు? గట్లయితే ఎట్లయ్యా.

''ఆ కాగితాలు ఎవరి దగ్గరున్నాయో ఊరోళ్లకు తెలవదా? పటేల్ దగ్గర వున్నాయి. మరి పటేల్ చెప్పొచ్చుకదా.. లే చెప్పలే... నన్నేమో చదవనీయక పోతివి. పంతులు ఒక్కరోజునన్నా రాడాయె. ఆయన ఏదో పట్నంలో వుండడంట. ఇంకేదో పని చేసుకుంటడంట. అప్పుడప్పుడు మాత్రం వచ్చి జీతం తీసుకుంటడంట. గట్లయితే ఈ ఊళ్లో పోరగాళ్లకు చదువు ఎట్లా వస్తది? చదువుంటే కదా అన్నీ తెలుసుకునేది. అప్పుడేగదా అన్నలు చెప్పేదాంట్లో ఎంత నిజం వుందో తెలిసేది?'' అని అంటున్న కూతురివైపు వీరయ్య అట్లనే చూస్తుండి పోయాడు.

. మాట్లాడేది నా బిడ్డేనా? ఇంకా చదివించి వుంటే నా బిడ్డ కూడా కలెక్టర్ అయి వుండేదేమో అని ఆలోచనలో పడ్డాడు.

''ఏందయ్యా మాట్లాడవు. గట్లయితే ఎట్టా... నర్సింహులు గతి ఇంతేనా? ఊరోళ్లుకొట్టి చంపితే దిక్కెవరు? పోలీసోళ్లు అన్నల కోసం కాంప్ పెట్టిండు. నర్సింహుల్ని కొట్టొద్దని వాళ్లయినా జెప్పయ్యా''

''ఆ వాళ్లు మాత్రం ఏం జేస్తారే...ఊరోళ్ల మాటలకు ఎదురు చెప్పలేరు. అంతే మరి. పెద్దోళ్లతో పెట్టుకుంటే ఏటవుద్ది. ఆడి ఖర్మ ఎట్టావుంటే అట్టా జరుగుతుంది. మనకెందుకు చెప్పు''

''గట్లయితే అంతేనంటావా? నీకు అన్నీ తెలుసు అనుకున్నానయ్యా. ఆడు నాకు ఏమవుతాడో నీకు తెలవదూ...ఇంతకాలం మేము కలసి తిరిగిన సంగతి తెలిసి కూడా ఆడికి పాణం మీదకు వచ్చిందని తప్పుకుంటున్నావా? నర్సింహులుకు నాకు పెండిల జేస్తనంటివే. నీ పొలంలో ఊడిగం చేసేందుకు ఆడిని మోసం చేస్తివా? మేమిద్దరమూ కలసి మెలసి తిరుగుతుంటే ఒకనాడన్నా తిట్టలేదే. ఇంతకాలం ఆడి కష్టం మీదనే కదా మనం బతుకుతూ వస్తుంది. ఆడే లేకపోతే మనం ఎక్కడుండేవాళ్లమో ఆలోజించుకో''

''నీ స్వార్థం నువ్వు చూసుకున్నావా అయ్యా. అమ్మ పోయిన తరువాత ఇల్లంతా నేనే నడుపుతుండ. నువ్వు నాకు ఎదురు చెప్పవు అనుకొన్న. నా మాటే నీ మాట అనుకొన్న. చివరకు నువ్వు కూడా నర్సింహులు కులం లేనోడని అనుకుంటున్నావేమో. కులం ఎందుకయ్యా కులంలో ఏముందయ్యా... వాళ్లున్నది మనకు చాకిరీ చేసేందుకేనా? వాళ్ల ఊడిగం చేయనట్టయితే ఈ ఊళ్లో ఎవరి పొలం పండదాయె. వాళ్లను మనువాడితే తప్పేందయ్యా'' అని తం(డిని నిలదీసింది పద్మ

వీరయ్య నోరు విప్పలేదు.

తం(డి ముఖంలోకి చూసిన పద్మకు పరిస్థితి అర్థమయింది.

★ ★ ★

''ఏందిరా ఇది... పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుంది. ముందు దీని అయ్యను తన్నాలిరా... బరితెగించింది ముండ... పెద్దా చిన్నా తెలియడంలా...'' గదమాయించాడు పటేల్.

అయినా పద్మ నోరు ఆగలేదు.

''ఇదిగో పటేలా... నేను మంచిగా చెప్తుండా... మీ మేలుగోరి చెప్తుండా... ఆడిని వదిలెయ్యండి. ఆడు నేను రేపు మనువాడుకుంటున్నాం. అన్నలకు ఆడేం చెప్తడు. ఏదన్నా చెబితే మా తమ్ముడు చెప్పాల. ఆడిని ఏం చేయలేక అత్తమీద కోపం దుత్త మీద చూపినట్టు మీరంతా నర్సింహులుని తిడుతుంటరు. కొడుతుండరు. గట్ల మంచిది కాదు... నర్సింహుల్ని వదలకపోతే నేను ఇక్కడే పాణం

విడుస్తాను. మిమ్మల్ని అందరి పోలీసోళ్లు పట్టుకు వెళతారు. ఇయ్యాల కాకపోయినా రేపయినా న్యాయం జరగకపోదు. అన్నా అసలు ఎందుకు వస్తుండరు? అన్నలంటే మీకెందుకంత భయం?''

అక్కడ చేరిన పెద్ద మనుషులందరూ కోపంతో ఉడికిపోతున్నారు.

మరికొందరు ఎప్పుడెప్పుడు ఈ పెద్దోళ్ళమీదకు ఉరుకుదామా... నర్సింహుల్ని ఎప్పుడు విడిపిద్దామా అన్నట్టు చూస్తున్నారు.

పటేల్‌కు పరిస్థితి అర్థమయింది.

మౌనం దాల్చక తప్పలేదతనికి.

''పటేలా... నర్సింహులు కులం తక్కువోడు' అంటవే... నువ్వు వుంచుకున్నముండ ఆడిమేనత్తే కదా... దాంతో నువ్వు కులభ్రష్టం లేదా? దానిపేర పొలం పెడతానని మాయజేసి ఎన్నిసార్లు కడుపు తీయలా? ఆఖరికి అట్టనే వచ్చిందికదా. దాన్ని చేజేతులా చంపింది నువ్వు కదూ... అడిగేవాళ్లు ఎవరూ లేరనా? వాళ్ళ అత్తతో నువ్వు కులికావు. నేను ఇప్పుడు దాని అల్లుడిని మనువాడితే ఊరికి చెడ్డ?

''గరీబోళ్ళ పొలాలన్నీ నా పేరనే ఉన్నాయి కదా. ఆళ్ళ కాగితాలన్నీ భద్రంగా మీ ఇళ్ళలోనే వున్నాయి కదా... బడికి పంతుల్ని రానివ్వరు. పోరగాళ్ళను చదువుకోనియరు. అంతా మీ రాజ్యమే... మీమాటే వెగ్గాల... మీమాటే నెగ్గాల! ఇంక వాళ్ళెందుకు? జీవిత కాలమంతా మీకు ఊడిగం చేయడానికేనా? పశువును కొట్టినట్టు నర్సింహులుని కొడుతుందరు కదా... ఆడు పశువా... మనిషి కాదా? మీ అన్యాయం ఇంకెంత కాలం నడుస్తది పటేలూ...'

పద్మ మాటలు విన్న నర్సింహులు కులపోళ్ళు పౌరుషంతో పెగలు కక్కుడ పటేల్ చూశాడు. ఇంకా ఆలస్యం చేస్తే కురుక్షేత్రం తప్పదనుకున్నాడు.

నర్సింహులుని వదిలేశాడ ....



మరి

''మా ఆవిడకి కోపం వస్తే ఇంట్లో సామానులంతా చిందరవందర చేసేస్తుందోయ్''

''మరి నువ్వేం చేస్తావ్?''

''సామానులన్నీ సర్ది పెడతాను

—సిహెచ్.వి.వి.ఎస్.మూర్తి
(కొమరగిరిపట్నం)

ఒళ్ళంతా హూనమయ్యేలా దెబ్బలుతిన్న నర్సింహుల్ని తెచ్చి ఇంట్లో పండబెట్టడం చూసిన వీరయ్య మౌనం వహించాడు.

రక్తపు బట్టలు తీసి తండ్రి బట్టలు వేసి, వేడి నీళ్ళతో కాపడం పెట్టింది పద్మ. వేడి పాలు తాగించి పోతున్నట్టున్న అతని ప్రాణాలను నిలబెట్టింది. దిగజారిపోయిన శక్తిని అప్పుడే పుంజుకుంటున్నాడతను.

అయినా నర్సింహులు నవ్వకుండా అలాగే చూస్తున్నాడు.

పద్మ చెప్పినట్టే చేస్తున్నాడు.. వింటున్నాడు!

''నరీన... ఈ రాత్రంతా జాతరకు వెళదాం... పొద్దున్నే మనువాడదాం. ఊరోళ్ళతో మనకేమి? అదిగో చూడు చిన్నపిల్ల... నేనేదానికి అమ్మను. మా అయ్య దానికి ఏం చేయలేదు... అందుకే నువ్వు ట్రాక్టర్ కొనాల. పొలందున్నాల. దీన్ని పట్నంలో ఎంతో చదివించాల... ఊరోళ్ళకు నర్సింహులు అంటే ఆషామాషీకాదు అనిపించాల. ఈ ఊరోళ్ళకు ఇరవైనాలుగు గంటలూ ఒకటే పోరు కులం తక్కువ.... కులం తక్కువ అని... నేను ఇప్పుడే మా అయ్యతో పాల్వంచపోయి వస్తా... రేపటికి కావలసినవి అన్నీ తెస్తా...'' అంటూ ఇంటిలోనుంచి పద్మ బయటకు అడుగుపెట్టింది.

★★★

జాతర మొదలయింది.

పద్మ ఇంకా ఇంటికి రాలేదు.

నర్సింహులుకు ఆందోళన ఎక్కువ అయింది.

బిక్కుబిక్కుమంటున్న పద్మ చెల్లెల్ని దగ్గరకు తీశాడు. ఏ చిన్న అలికిడి అయినా తొంగి చూస్తున్నాడు.

ఆఖరి బస్సుకూడా వెళ్ళిపోయింది...

పద్మ రాకపోవడంతో నర్సింహులుకు ఆతురత పెరిగింది. అతనిలో ఆలోచనలు ఎక్కువయ్యాయి.

...

నర్సింహులు ఒళ్ళు వెచ్చగా కాలిపోతుంది. జ్వరం ఎక్కువయినట్టు తెలుస్తునే వుంది. అప్పుడు తెలిసిందతనికి పద్మను తనెంత గాఢంగా ప్రేమిస్తుందీ...

వీరయ్య జాడకూడా తెలియలేదు...


పద్మ చెల్లెల్ని సముదాయించి, అంత జ్వరంలో కూడా పాల్వంచరోడ్డు ఎక్కాడు నర్సింహులు. దారిలో ఎదురయిన వాళ్ళను అడుగుతూనే వున్నాడు. ఎవరూ సరియైన సమాధానం చెప్పడంలేదు.

నర్సింహులు ఊరు దాటాడు.

వీరయ్య ఇంటిలో మిణుకుమిణుకుమంటున్న చిన్నదీపం ఆరిపోయింది.

పద్మ చెల్లెలు భయంతో బావురుమన్నది.







శిల్పాశెట్టి

ప్రస్తుతం 'సాహసవీరుడు—సాగరకన్య'లో బొంబాయి తార శిల్పాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. బొంబాయి తారలు సెక్స్‌పోజింగ్‌లో ఎలాంటి అభ్యంతరం చెప్పరన్నది మనం వారు నటించిన చిత్రాలు చూస్తుంటేనే తెలుస్తుంది. శిల్పాశెట్టి కూడా అదే మాట అంటోంది. సెక్స్‌పోజింగ్‌లో తప్పేముంది, సినిమా చూడడానికి వచ్చేవాళ్ళని ఉల్లాసపరచాలిగా అంటోంది మరి!

—సుబ్బారావు



అప్పుడే వీరయ్య కొడుకు పర్వతాలు ›పాకీతో ఇంటిలో అడుగుపెట్టాడు. చెల్లెలిని దగ్గరః తీసుకుని బుజ్జగించాడు.

"నర్సింహులు ఎక్కడ?"

"అక్కకోసం పొల్యంచ పోయిండు...'

"ఊరిబయటకు పరుగుదీశాడు ః ్వతాలు. నడవలేక నడుస్తున్న నరసింహుల్ని కలిశాః ...."

"మీ అక్క నీకేమయినా కనిపించిఁ గా...?"

"ఆ..."

"ఎక్కడ... ఎప్పుడు కన్పించింది... సంతోషంతో రెట్టిస్తూ అన్నాడు నర్సింహులు.

"ఇంకెక్కడి అక్కా... మధ్యాహ్నం ఎప్పుడో అక్కను పోలీసోళ్ళు కాంప్‌కు తీసుకెళ్ళాః ంట..."

"ఆ..." అంటూ నోరు తెరిచాడు నర్సింహులు.

వేగంగా అడుగులువేస్తూ ముందుక సాగిపోయాడు తీవ్రవాది అయిన పర్వతాలు.

★★★

"ఏమే... నక్సలైట్లకు అన్నం పెడత నంటే... మా కాంప్ గురించి వాళ్ళకుజెప్తావ్.. మీ తమ్ముడుతో పటేల్‌ను చంపిస్తావా..." ని పద్మను చెంపలను పగలగొడుతున్నారు పోలీసులు

"మీకు దాన్ని ఎట్టా కొట్టాలో తెలి సడంలే.. ఎట్ల చేరారా్రి పోలీసుల్లో.. మీః అంతా బయటకు పోండి... దీని సంగతి నేను ూసుకుంటాను..." అని గదమాయించాడ కాంప్ ఎస్.ఐ.

కిందపడివున్న పద్మను మెల్లగా పైకి లేపాడు.

వీపుమీద చేయివేశాడు...

పద్మ ప్రాణం కలుక్కుమన్నది.

"ఇంత అందమయిన మనిషిని కొడః ారా్రి..." అంటూ ఆమెను తన గుడారంలోకి నడిపించుకుని వెళ్ళారు ఎస్.ఐ.

పద్మ మనసులో సందేహం...

ఎస్.ఐ చేతిలోని రివాల్వర్‌ను ఆమె కు గురిపెట్టాడు.



మంచివారు

"మీ ఎదే నాకు పదమం చాలు య ప్రతంటే... డాక్టర్ ప్రార్థికె నాకు డాక్టర్ నేను గర్భవతిని వెప్తా..." ప్రయిస్తూ చెప్పింది ఉమ

"ఏ... ఈ శుభవార్త చెప్పడానికి వచ్చావయు"

"మీ ంత మంచివారండీ. ఇదే మా నాన్నయితే వీపు విరేసేవాడు తెలుసా?"

—తిప్పన వెంకటేశ్వరరావు
(రత్నవరం)

"ఏంప్ పిల్లా... గుట్టుచప్పుడు కాకుండా నా కోరిక తీసు.. తీర్చావంటే నిన్ను ఎట్ల తెచ్చామో గట్లనే పంపిస్తా... లేదంటే నీమానం, ప్రాణం, ఖతమ్... ఏదికావాలో జరతేల్చుకో పోరీ..." అన్నాడు ఎస్.ఐ.

పద్మ ససేమిరా ఒప్పుకోలేదు...

"రేయ్ ... ధైర్యంవుంటే కాల్చరా... చావనన్నా చస్తాను కానీ అలాంటి నీచమయిన పని చేయను..." అన్నది ధైర్యంగా.

రివాల్వర్ ఎక్కుపెట్టినంత ధైర్యంగా కాలవలేని ఆ కామాంధుడు తన పశుబలం వుపయోగించి పద్మను నలిపివేశాడు.

నలిగిపోయిన పద్మను ఇంకొక నలుగురికి అప్పగించాడు.

ఇక ఆ పద్మలో రేకలు లేవు...

రాత్రి పదిగంటల సమయంలో పద్మను పోలీస్ కాంప్ బయట వదిలిపెట్టారు.

సామూహికంగా మానభంగం కావించబడిన పద్మ ఇంటికి వెళ్ళాలో లేక జరుగుతున్న జాతరకు వెళ్ళాలోఅర్థం కాని పరిస్థితిలో జాతరకే వెళ్ళింది...

ముత్తయిదువలందరూ పాటలు పాడుతున్నారు.

పిల్లా పెద్దలందరూ ఆనందంతో గంతులు వేస్తున్నారు.

ఎటు చూసినా కోలాహలం...

తన బతుకు ఎటూ బుగ్గి అయిపోనాది... అలా అనుకుంటూనే 'ముసుగు' కావాలని అనుకున్నది పద్మ...

గట్లనే ముసుగుగా మారిపోయింది.

ఒక్కసారిగా కాలేగట్టు బాంబుల మోతలతో దద్దరిల్లింది... మందుపాతరలతో అతలా కుతలమై పోయింది పోలీస్‌కాంప్.

జరుగుతున్న జాతర ఆగిపోయింది.

'బతుకమ్మా' అని పాట పాడలేక ఎవరింటికి వాళ్ళు చేరుకున్నారు.


పోలీస్ కాంప్‌లో ఏం జరుగుతుందో చూద్దామని వెళ్ళిన పటేల్, నర్సింహుల్ని కులం తక్కువ అని అవహేళనం చేసిన పెద్దలందరూ ముసుగులుగా మారిపోయారు.

నర్సింహులు ఇప్పుడు నవ్వలేక నవ్వుతున్నాడు.

మనువు ఆడేందుకు పద్మలేదు.

✱





జాగ్రత్తపడాలి

వెదీ వలపుల్ని రంగంలో నేటి ... హీరోలలో గోవిందకు మంచి ఫాలోయింగ్ వుంది. మనిషి ...స్థం అనేది ఎలా వలిపిస్తుందో ... అనడానికి హీరో గోవింద ... మంచి హాండ్సమ్‌గా వున్న ... హీరోగా పెట్టుకుని చిత్రాలు ...లని పలువురు హిందీ నిర్మాతలు ...వచ్చారు. అవకాశాలు వస్తున్నాయి ...ని గోవింద అన్నీ ఒప్పుకుంటున్నాడు. ప్రస్తుతం ఇప్పుడు ఎటొచ్చి తను ...కున్న చిత్రాలకు కాల్షీట్స్ ఇవ్వలేక ... మనపడుతూ ఇవముంది అయినా జాగ్రత్తపడాలి అంటున్నాడు.

—సుబ్బారావు

